# కార్యకర్తలకు అండగా ఉంటాం..



మల్లాపూర్ వీఎన్ఆర్‌గార్డెన్‌లో ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవసభకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆయన చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కక్ష సాధింపులకు భయపడేది లేదు..
- ఎంపీ సీటు ఎవరికి ఇచ్చినా గెలిపిస్తాం..
- ఎమ్మెల్యే వేతనం ప్రజల కోసమే ఖర్చు చేస్తా..
- నా ట్రస్టు ద్వారా కూడా సేవ చేస్తా..
- ఉప్పల్, మల్కాజిగిరిలో విజయోత్సవ సభలు
- హాజరైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 4: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ మల్లాపూర్ వీఎన్ఆర్‌గార్డెన్‌లో ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవసభ, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని, విద్య, వైద్యం కోసం ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేగా నా వేతనం ప్రజల కోసమే ఖర్చు చేస్తామన్నారు. నా ట్రస్టు ద్వారా కూడా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, దేవేందర్‌రెడ్డి, శ్రీదేవి, గీతాప్రవీణ్, ప్రభుదాస్, శిరీషారెడ్డి, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, పావనిరెడ్డి, అంజయ్య, హన్మంతరెడ్డి, జ్యోత్స్నాగోశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు డా.బీవీ.చారి, మహేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

ప్రొఫెసర్ జయశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నేతలు, సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

### విజయోత్సవ సభకు తరలిన శ్రేణులు..

చర్లపల్లి : మల్లాపూర్ డివిజన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షుడు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సాయిజెన్ శేఖర్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు

బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. నాచారంలోని వీఎన్ఆర్‌గార్డెన్‌లో కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

వీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవసభకు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

## కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే సాయం

మెడికల్ సీటు సాధించిన బీఆర్ఎస్ కార్యకర్త కుమారస్వామి కుమార్తెకు సీటు కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రూ. 80వేల చెక్కును మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా తనతో పాటు పదేండ్లుగా తోడుగా ఉంటూ, పార్టీ కోసం పని చేసిన దివ్యాంగుడు, కార్యకర్తకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేసిన సహాయం, కృషిని పలువురు అభినందించారు. - ఉప్పల్

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం..



గౌతంనగర్ లక్ష్మీగార్డెన్స్‌లో విజయోత్సవ సభలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 4: మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కార్యకర్తలు, నాయకులే పట్టుకొమ్మలని..అధికారంలో ఉన్నా.. లేకున్నా ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ.. అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ లక్ష్మీగార్డెన్స్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానన్నారు. గౌతంనగర్ డివిజన్ జేఎల్ఎస్ నగర్‌లో గత మేలో అక్కడ నివాసం ఉంటున్న స్థానికులు బీఆర్ఎస్‌కు ఓటు వేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొందరిపై కక్షసాధింపు చర్యగా నోటీసులు ఇచ్చారు. అయితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరించానని కేటీఆర్ సమక్షంలో తెలిపారు. నేరేడ్‌మెట్ డివిజన్‌లో స్ట్రీట్ వెండర్స్ దుకాణాలను అధికారులు కూలగొట్టారని, వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అర్ధరాత్రి, బీఆర్ఎస్ నాయకులకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారికి భయపడే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తలకు ఎవరూ భయపడొద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ సార్ ఎవరికి సీటు కేటాయించినా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్లు మురుగేశ్, సునీతా రామయాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా, సబితా కిశోర్, మాజీ కార్పొరేటర్లు శ్రీదేవి హన్మంతరావు, నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు భద్రారెడ్డి, అంజయ్య, పరశురాంరెడ్డి, హన్మంతరావు పాల్గొన్నారు.



మల్కాజిగిరి విజయోత్సవ సభలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు బండి సతీశ్‌గౌడ్, బండి శ్రీరాములు గౌడ్‌కు ఆదివారం మాతృ వియోగం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్థానిక మేయర్ జక్క వెంకట్‌రెడ్డితో కలిసి బండి జంగమ్మ(80)భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సతీశ్ గౌడ్, శ్రీరాములుగౌడ్‌లను పరామర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శివ కుమార్‌గౌడ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- పీర్జాదిగూడ, ఫిబ్రవరి 4

## ఘనంగా మల్లన్న కల్యాణం

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ యాదవ్ సంగమం ఆధ్వర్యంలో జరిగిన మల్లన్న కల్యాణం కార్యక్రమానికి ఆదివారం కార్పొరేటర్ మేకల సునీతా రామయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్ పాల్గొన్నారు. - నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 4

## దర్గాలో ఎమ్మెల్యే 'మర్రి' ప్రార్థనలు

నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లో యాదే ఫాజిల్ దర్గా హజ్మత్, ఉర్సు ఈ షరీఫ్ ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిశోర్ , బీఆర్ఎస్ యువనాయకులు డాక్టర్ భద్రారెడ్డి, కార్పొరేటర్లు సబితా అనిల్ కిశోర్, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుశాంత్, అరుణ్, సురేశ్, శ్రీహరి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

-నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 4

## ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటసాయినగర్, సాయికృష్ణానగర్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించినందుకుగాను కాలనీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారి శ్రీవాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కాలనీలో తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం కావడంతో వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. - రామంతాపూర్, ఫిబ్రవరి 4

## కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం అల్వాల్‌లో ఐ ల్యాండ్ కంటి దవాఖానను మజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, నిర్వాహకులు నీలాంబర రావు, డాక్టర్ శరత్ చంద్ర, కార్పొరేటర్ జితేంద్రనాథ్, అశోక్ రెడ్డి, రాజసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణగౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, మధుసూదన్, దేవేందర్, కిట్టు, సాయికుమార్ పాల్గొన్నారు.

- మల్కాజిగిరి, ఫిబ్రవరి 4

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL
SOP.No. 11 of 2023
Between:
1. Panamanian Mahesh Kumar, S/o. P.V. Gopala Krishna, age-54 yrs
2. Panamanian Sita Ratnam, W/o. Mahesh Kumar, age-52 yrs, Both are R/o. Plot No.28, Prime meadows, Opp: SLG Hospital, Bachupally, Hyderabad-500072. ... Petitioners
AND
1. LIC Divisional Manager, Divisional office, Machilipatnam.
2. All concerned ... Respondents
To,
All concerned
Take notice that the above-named petitioners filed the above suit for declaration as successors of the deceased Late Panamanian Tapasvi. The said suit is posted on 13-02-2024 for the appearance of concerned any who are interested.
Therefore the concerned herein summoned to appear before Principal Senior Civil Judge Medchal-Malkajgiri District At : Medchal on 13-02-2024 at 10-30 AM failing which the above matter will be declared exparte.
// By Order of Court //
Sd/- B.SRINIVAS
Advocate
Off: 8-2-248/A/5/16, Plot No.717, Journalist Colony, Road No.2, Banjara Hills, Hyd-500034, T.S.

PUBLIC NOTICE
Please be informed that, our client Mr. **T.R. SRINIVAS,** Sons of Martanda Murthy, aged: 52 years. Occ: Software Engineer. Resident of H. No. 1-8-726/32, Nallakunta, Hyderabad - 500 044, TS., purchased the Open Plot No. 28 Part and 29. admeasuring 276.67 square yards or 231.29 square meters in Survey Nos. 91/2. 125 Part & 127 Part situated at Vempuguda, Near Saket Nagar. Under Kapra Village & Municipality. Keesara Mandal. Ranga Reddy District presently in Medchal-Malkajgiri District. Telangana State from (1) Sri. V. Ramalinga Reddy S/o Late V. Laxma Reddy represented by his Agreement of Sale cum GPA Holder M/s Saket Engineering Private Limited represented by their Director G. Ravi Kumar and (2) M/s Saket Engineering Private Limited represented by their Director G Ravi Kumar vide sale deed dated: 05.01.2007 registered as Document No. 312/2007 registered in the office of the SRO. Malkajgiri and enjoying the same with absolute joint possession and title. While thus so. the original document dated **05.01.2007 registered as Document No. 312/2007 registered in the office of the SRO, Malkajgiri** was missed while travelling and could not find the same.
If any person/s claiming right or title through the said original document dated **05.01.2007 registered as Document No. 312/2007 registered in the office of the SRO, Malkajgiri** executed by (1) Sri. V. Ramalinga Reddy S/o Late V. Laxma Reddy represented by his Agreement of Sale cum GPA Holder M/s Saket Engineering Private Limited represented by their Director G. Ravi Kumar and (2) M/s Saket Engineering Private Limited represented by their Director G. Ravi Kumar may please be avoided so as to protect the interest of the present claimants and if any person/s found the original document are requested to hand over the same to below mentioned address or at nearest Police Station.
**Sd/- M. V. V. Malleswara Rao, Advocate,**
# 6-3-609/69, Anand Nagar, Khairatabad, Hyderabad-500 004.
e-Mail malli.mothiki@gmail.com
(M): 9246199821

PUBLIC NOTICE
It is hereby informed to all the general public that my clients **M/S. V K INFRA DEVELOPERS** Represented by Managing Partner **SRI.VIPIN KUMAR AGARWAL AND OTHERS** had entered into Agreement of Sale, Dated 06.01.2024 to purchase the Schedule Property mentioned below from **Smt. Kantamsetty Rama Madhavi, D/o. Meda Ramaiah**, R/o. B42/F2, Vijay Nagar Colony, Opp IOB, Asifnagar, Hyderabad-500 057 and paid advance sale consideration to her.
If any person or persons having any claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid documentary evidence within SEVEN DAYS from the date of this publication, failing which my clients will proceed with getting executed the Sale Deed in their favour and any objections received thereafter shall not be entertained.
**SCHEDULE OF PROPERTY**
All that the Open Plot Nos. 32, Admeasuring 477 Sq.Yds and Plot No. 36, Admeasuring 633 Sq.Yds, together Admeasuring 1110 Sq. Yds., or 928.10 Sq.Mts., in Sy.No.66 Situated at Seha Sayee Nagar, Uppal (Kalan) Village & Mandal, Medchal Malkajgiri District and bounded on: NORTH: 25' Wide, SOUTH: 30' Wide Road, EAST : 25' Wide Road, WEST : Plot Nos.31 & 37.
Hence, this PUBLIC NOTICE
Sd/- K.PRADEEP REDDY
ADVOCATE
#2-2-1118/3/C, 2nd Floor, above Bank of Baroda, Shivam Road, Tilaknagar, Hyderabad. Phone: 9948798666

## రక్తదానం చేయాలి

బోడుప్పల్, ఫిబ్రవరి 4 : రక్తదానం చేయడానికి ముందుకు రావాలని నాన్న ఫౌండేషన్ నిర్వాహకులు రాసాల కుమార్ కోరారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చెంగిచర్లలో రక్తదాన శిబిరాన్ని నాయకులు వజ్రేశ్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చందర్‌గౌడ్, వెంకటేశ్, జంగయ్యయాదవ్, నాయకులు కిశోర్‌గౌడ్, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆలయాల పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4 : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్‌లోని మహంకాళి, మైసమ్మ, పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణ పనులను ఆదివారం చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆంజనేయులు, కౌన్సిలర్ నర్సింగ్‌రావుతో కలసి పూజలు చేశారు.

## నేడు సీసీ రోడ్లు ప్రారంభం

ఘట్‌కేసర్:జడ్పీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. ఏదులాబాద్, మాదారం, మర్పల్లిగూ గ్రామా ల్లో ఈ రోడ్లను నిర్మించినట్లు ఆమె పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్ రావుకు నివాళి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 : అల్వాల్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్ రావు దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ చైర్మన్ జీవన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాధవన్, సంధ్య, శబరి, గౌరి, శంకర్, మోహన్ కృష్ణ, దయాకర్, కొమరమ్మ, రవి, చారి పాల్గొన్నారు.

## చెత్తను రోడ్లపై వేయొద్దు

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను ఆదివారం కమిషనర్ వేమనరెడ్డి, చైర్మన్ కొండల్‌రెడ్డి పరిశీలించారు. అన్నోజిగూడ, హన్‌మాన్ నగర్, సాయినగర్, ఇంద్రనగర్‌లో వారు పర్యటించి స్థానికులకు పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. చెత్తను రోడ్లపై వేయొద్దని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్, కమిషనర్ ప్రజలకు వివరించారు.

- ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4

## మౌలిక వసతులు కల్పిస్తాం..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 4: శ్రామిక్‌నగర్‌లో మౌలిక వసతులు కల్పిస్తామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ గౌస్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ శ్రామిక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడుగా మహ్మద్ గౌస్, ఉపాధ్యక్షులుగా వీ.హేమంత్ కుమార్, మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ హమీద్, కోశాధికారిగా కొంతం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా అబ్దుల్ రెహమాన్, శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సయ్యద్ లబ్దుల్లా, మహిళా ప్రతినిధిగా సీహెచ్ లీలావతి, సలహాదారులుగా కొండయ్య, సరసయ్య, ఎం శ్రీనివాస్, బీవీఎస్ శాస్త్రీయులు ఎన్నికయ్యారు.

శ్రామిక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

## వైద్య శిబిరానికి స్పందన

నాచారం డివిజన్ హెచ్ఎంటీనగర్ కమ్యూనిటీహాల్‌లో హబ్సిగూడ స్ట్రీట్ నం 7లోని డాక్టర్ గుణాస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ డా.గుణ భగవత్‌రెడ్డి, డా.నంద కిశోర్, డా.ప్రవీణ్‌కుమార్, డా. వీరుమారి, డా.వికాస్, డా.భార్గవి, డా.కావ్య, నేతలు సాయిజెన్ శేఖర్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కోటేశ్వర్‌రావు, నరసింహ పాల్గొన్నారు. - ఉప్పల్, ఫిబ్రవరి 4

## కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఇండో నేపాల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మేడ్చల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. యూనివర్సల్ 369లో శిక్షణ పొందిన 36 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. 24 మంది బంగారు,12 మంది రజత పతకాలను సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, కోచ్‌లు అక్షయ, మంజుశ్రీ, వరణ్‌తేజ్‌ను యూనివర్సల్ షటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ గడ్డం సాయికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

- మేడ్చల్, ఫిబ్రవరి 4



తూంకుంట మున్సిపాలిటీ దేవయాంజాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్‌కు చెందిన 70 మంది 10వ తరగతి విద్యార్థులు ఒకే వేదికపై కలిసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రామ్ రెడ్డి, బాపురెడ్డి, హన్మంతరావు, మల్లారెడ్డి, నర్సింహ రెడ్డి, ఉమాదేవి, ప్రిన్సిపాల్ బాలేశ్ పాల్గొన్నారు.

- శామీర్‌పేట, ఫిబ్రవరి 4

ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని ఎన్వీ భాస్కర్‌రావు భవనంలో ఆదివారం ముఖ్దుం మొహిద్దిన్ చిత్రపటానికి కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధి గొడుగు యాదగిరిరావు, ప్రముఖ నాటకకళాకారుడు, రచయిత బొమ్మగాని సోమయ్య, సింగరేణి కాలరీస్ రిటైర్డ్ అధికారి రాజమల్లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు. - చర్లపల్లి, ఫిబ్రవరి 4

## ముఖ్దుం మొహిద్దిన్‌కు ఘన నివాళి